ఆటోలో నుంచి కింద పడి

వ్యక్తి మృతి

7

735 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి 7

ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆత్మహత్య 7

పాలమూరులో ఫుట్‌బాల్‌కు పూర్వవైభవం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీ

6



తలబడుతున్న మహబూబ్‌నగర్, ఖమ్మం జట్లు

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి

6

నలిగిపోతున్న.. కాటన్ సీడ్ రైతులు

సబ్ ఆర్గనైజర్ల అప్పులకు రైతుల డబ్బులకు ముడిపెడుతూ దోపిడీ



జోగులాంబ గద్వాలలో సాగు చేసిన కాటన్ సీడ్ పంట

- వారు అప్పులు చెల్లించిన తర్వాతే డబ్బులు ఇస్తామని లింకు
- కాటన్ సీడ్ విధానంలో ఎక్కడా అధికారికంగా లేని సబ్ ఆర్గనైజర్లు
- ఆర్గనైజర్ల వెసులుబాటు కోసం నియమించుకొని రైతులపై జులుం
- ఇప్పటికే సమయానికి డబ్బులు ఇవ్వని కంపెనీలు, రైతుల్లో ఆందోళన



మహబూబ్‌నగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : జోగులాంబ గద్వాల జిల్లా కాటన్ సీడ్ సాగుకు ప్రసిద్ధి. దేశంలోనే పత్తి విత్తనాలు విక్రయించే ప్రధాన కంపెనీలన్నీ ఇక్కడే కాటన్ సీడ్‌ను రైతులతో పండిస్తాయి. వాటిని ప్యాకింగ్ చేసి దేశ వ్యాప్తంగా విక్రయిస్తాయి. అ త్యధిక విత్తనాలను పండించే గద్వాల కాటన్ సీడ్ రైతులు మాత్రం అటు కంపెనీలు, ఇటు మధ్యవర్తుల (ఆర్గ నైజర్లు) చేతిలో దోపిడీకి గురవుతూనే ఉన్నారు. ఒకమార్గం మూసివేస్తే మరో మార్గంలో రైతులను నయవంచన చేస్తున్నారు. త్రైపాక్షిక ఒప్పందాల నుంచి జర్మినేషన్ టెస్టుల్లో పాస్, ఫెయిల్ చేస్తూ ఫెయిల్ అయిన విత్తనాలను తిరిగి ఇవ్వకుండా నకిలీ విత్తనాలుగా మార్చడం, సమయానికి డబ్బులు ఇవ్వకపోవడం, పంట వేసిన తర్వాత తొలగించాలని చెప్పడం, అధిక వడ్డీలకు అప్పులు ఇవ్వడం, అప్పులు ఇవ్వకపోతే భూములు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, అప్పులు తీర్చడానికే ఏళ్లుగా కష్టపడాల్సి రావడం, ఇలాంటి ఎన్నో కష్టాలను గద్వాల కాటన్ సీడ్ రైతులు ఎదుర్కొంటున్నారు. కనీసం వారు పండించిన పంటకు సరైన ధరకు కూడా నోచుకోలేని

అప్పులు పడ్డాడని మాకు ఇవ్వడం లేదు



మాది ధరూర్ మండలం గుడ్డెందొడ్డి గ్రామం. మా గ్రామంలో సహదేవుడు అనే సబ్ ఆర్గనైజర్ వద్ద గింజలు తీసుకొని మేము కాటన్ సీడ్ సాగుచేశాం. 4.15 క్వింటాళ్ల గింజలు అమ్మి కూడా చాలా రోజులవుతోంది. డబ్బుల కోసం మెయిన్ ఆర్గనైజర్ రాంచంద్రారెడ్డిని అడిగితే సబ్ ఆర్గనైజర్ సహదేవుడు తనకు అప్పుపడ్డాడని, డబ్బులు ఇవ్వనని అంటున్నారు. సహదేవుడుని అడిగితే అప్పుంటే తన భూమిని ఆర్గనైజర్ రాంచంద్రారెడ్డి రెండున్నరెకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, తాను ఇవ్వలేనని చెబుతున్నారు. మేము చేయని అప్పులకు మా పంట డబ్బులు ఎలా పట్టుకుంటారు.

- గోవిందు, కాటన్ సీడ్ రైతు, గుడ్డెందొడ్డి

పల్లె సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పల్లె సంస్కృతి, భక్తికి ప్రతీక బతుకమ్మ అని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఐడీవోసీ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలకు కలెక్టర్ హాజరై పూజలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ భక్తిశ్రద్ధలతోపాటు సామూహిక ఆనందానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కలెక్టర్ పూజలు పూర్తి చేసిన అనంతరం మహిళలతో కలిసి బొడ్డెమ్మలు వేసి ఆడారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో పల్లె పాటలతో వాతావరణాన్ని రంజింపజేశారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ పి.అమరేందర్, డీఆర్‌డీఏ అదనపు పీడీ రాజేశ్వరి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి, జిల్లా మత్స్యశాఖ అధికారిణి డాక్టర్ రజిని, డీఈవో రమేష్‌కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్‌లోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.



మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

అన్ని రకాల సదుపాయాలతో

ఇండోర్ స్టేడియం



ఇండోర్ స్టేడియంలో సౌకర్యాలు పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రాజీవ్ చౌరస్తా, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో అందుబాటులోకి తెస్తున్న ఇండోర్ స్టేడియాన్ని ప్రజలు సద్వినియోగించుకునేలా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి పట్టణంలో కలెక్టర్ నిధులతో ఇండోర్ స్టేడియంలో చేస్తున్న పునరుద్ధరణ పనులను గురువారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేడియం నూతన బ్యాడ్మింటన్ కోర్టు, క్యారమ్స్, టేబుల్స్, టెన్నిస్, జిమ్ గదుల్లో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. ప్రజల వినియోగానికి అవసరమైన ఏర్పాట్లపై జిల్లా క్రీడల యువజన అధికారి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీరుకు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలు సమర్థవంతంగా స్టేడియాన్ని ఉపయోగించుకునేలా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఇండోర్ స్టేడియం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం సరైన మెయింటెనెన్స్, సీటింగ్, లైటింగ్‌తో పాటు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు ఇంజినీరింగ్, క్రీడా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీలైనంత త్వరగా అన్ని అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అధికారులు బదులిచ్చారు. డీవైఎస్‌వో సుధీర్ కుమార్‌రెడ్డి, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



టెండర్లకు వేళాయె..

మద్యం దుకాణాలకు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ..

- ఉమ్మడి జిల్లాలో 230 మద్యం దుకాణాలు
- వచ్చేనెల 23న లక్కీడిప్..
- డిసెంబరు1 నుంచి కొత్తపాలసీ

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కొత్త మద్యం దుకాణాల పాలసీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నవంబరు 30తో ప్రస్తుత ఎక్సైజ్ పాలసీ ముగియనున్నందున కొత్త పాలసీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. శుక్రవారం నుంచే దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇదివరకు ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలు ఉండగా ఇప్పుడు ఆ ధర రూ.3 లక్షలకు పెంచారు. ఈ నెల 26 నుంచి అక్టోబరు 18 వరకు దరఖాస్తులు స్వీకరించి, అదేనెల 23న కలెక్టర్‌ల ఆధ్వర్యంలో లక్కీడిప్ ద్వారా దుకాణాలను కేటాయించనున్నారు.

పాలమూరులో 230 మద్యం దుకాణాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో 90 దుకాణాలు ఉండగా, వాటిలో 14 గౌడ్స్, 10 ఎస్సీలు, 3 ఎస్టీలకు రిజర్వ్ చేశారు. 6 స్లాబులలో లైసెన్స్ ఫీజులు నిర్ణయించారు. ఉమ్మడి పాలమూరులోని జనాభా ప్రకారం 3 స్లాబులు వర్తించనున్నాయి. 5 వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాలలో లైసెన్స్ ఫీజు రూ.50 లక్షలు, 5 వేల నుంచి 50 వేల జనాభా వరకు ఉన్న ప్రాంతాలలో రూ.55 లక్షలు, 50 వేల నుంచి లక్ష జనాభాలోపు ఉన్న ప్రాంతాలలో రూ.60 లక్షలు, లక్ష నుంచి 5 లక్షల జనాభా ఉన్న ప్రాంతాలలో రూ.65 లక్షల

(మిగతా 6లో..)

చేజిక్కిన కలల కొలువు

7

గ్రూప్-1లో సత్తాచాటిన ఉమ్మడి పాలమూరు జిల్లా యువత

రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి, పలువురికి గాయాలు

7

జై జగదాంబా.. నమోనమామి

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అమ్మవార్లు వివిధ అలంకరణలలో భక్తులకు దర్శనమిచ్చారు.

7



లోకల్ జోష్


- పట్టణం నుంచి పల్లెకు వస్తున్న బడాబాబులు
- గ్రామాల్లో ఆధిపత్యాన్ని చాటుకునేందుకు వ్యూహ ప్రతివ్యూహాలు
- రిజర్వేషన్ల ఖరారుతో మారనున్న ముఖ చిత్రం
- ఇక నియోజకవర్గాలకే పరిమితం కానున్న ఎమ్మెల్యేలు

పల్లెకు వస్తున్నారు..

గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయంగా తమ పట్టును నిలుపుకునేందుకు పట్నంలో స్థిరపడిన బడాబాబులు పల్లెలకు తరలి వస్తుండడంతో రాజకీయ వాతావరణం నోటిఫికేషన్ కంటే ముందే ఏర్పడింది. దసరా కంటే ముందే దావత్‌ల పర్వం షురూ అయింది. పల్లె రాజకీయ వాతావరణాన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు అనేక ప్రయత్నాలు రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండానే జరుగుతుండడం విశేషం. బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్ పరంగా సింహభాగం సీట్లు దక్కుతాయని ఆశిస్తున్న నేపథ్యంలో పేరు గల బీసీ నాయకులను అనుకూలంగా మలుచుకునే క్రమంలో పట్నం బాబులు నిమగ్నమయ్యారు.

అధిక సమయం ఇక నియోజకవర్గాల్లోనే..

స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న క్రమంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు అధిక సమయాన్ని నియోజకవర్గానికే కేటాయించనున్నారు. కుల సంఘాలు, ప్రముఖంగా యువతను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నారు. అధికారులు కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందులైనా తక్షణం పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పక్షానికే కాకుండా ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలకు కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలమైన ఫలితాలు వస్తే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులు వేయవచ్చని బీఆర్ఎస్, బీజేపీలు భావిస్తున్నాయి.



నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : దసరాలోగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడుతుందని వస్తున్న వార్తల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ సందడి నెలకొంది. పల్లెల్లో తమ ఆధిపత్యాన్ని నిరూపించుకునేందుకు పట్నం బాబులు గ్రామాలకు తరలి వస్తుండడంతో నోటిఫికేషన్ కంటే ముందే కోలాహలం మొదలైంది. దసరా పండుగకు ముందే దావత్‌లు ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది. అనేక సమీకరణాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనున్నదనే రాజకీయ విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమ ప్రాబల్యాన్ని నిరూపించుకునేందుకు అధికార పక్షం కాంగ్రెస్‌తో సహా బీఆర్ఎస్, బీజేపీలు సిద్ధం కావడంతో ఈసారి పల్లెపోరు ఆసక్తికరంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలకు ఈ అంశం బలపరీక్షగా మారిందనే అంశంలో ఎలాంటి సందేహం లేదు.

మారనున్న రాజకీయ ముఖ చిత్రం

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంలో జిల్లాలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని 20 మండలాల్లో 460 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 20 మండలాల్లో 20 జడ్పీటీసీ స్థానాలు, 210 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. గడిచిన ఎన్నికల్లో జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లోని మొత్తం గ్రామపంచాయతీలు 460 ఉండగా, బీసీలకు 83 స్థానాల్లో రిజర్వేషన్ కల్పించారు. జనరల్ స్థానాల్లో బీసీలు గెలిచినవి 37కాగా, మొత్తం 120 స్థానాల్లో వారు విజయం సాధించారు. ఎంపీటీసీ స్థానాల్లో కూడా బీసీలే అధిక స్థానాల్లో గెలుపొందారు. మొత్తం 210 ఎంపీటీసీలకుగాను బీసీలకు 49సీట్లు రిజర్వ్‌డ్ కాగా, జనరల్ స్థానాల్లో కూడా 21 చోట్ల వారు గెలుపొందారు. 210 ఎంపీటీసీలకు గాను 70 స్థానాల్లో గెలుపొందిన బీసీలు రాజకీయంగా తమకున్న ప్రాధాన్యతను నిలబెట్టుకున్నారు. జడ్పీటీసీ స్థానాలు 20 ఉండగా బీసీలకు మూడు స్థానాలు కేటాయించారు. జనరల్ స్థానంలో మరో చోట బీసీ అభ్యర్థి గెలుపొందారు.

ఇచ్చిన హామీలను సీఎం నెరవేర్చాలి

» ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

దేవరకద్ర, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పింఛన్‌దారులకు, ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో వికలాంగుల పోరాట సమితి, పింఛన్‌దారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో పింఛన్లను పెంచుతామని చెప్పి, 18 నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడం తగదన్నారు. నవంబర్ వరకు పింఛన్లు పెంచకపోతే హైదరాబాద్‌లో మహాగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు దసరా కానుక

మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ప్రయాణికులకు దసరా కానుకగా మహబూబ్‌నగర్ జిల్లాలోని డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీడ్రా నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సంతోష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ప్రయాణించిన వారు తమ టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబరు, చిరునామా రాసి బస్టాండ్‌లోని బాక్సుల్లో వేయాలని తెలిపారు. వచ్చే నెల 8న లక్కీ డ్రా నిర్వహించి, మొదటి బహుమతిగా రూ.25వేలు, రెండో బహుమతిగా రూ.15 వేలు, మూడో బహుమతిగా రూ.10 వేలు అందిస్తామని ప్రకటించారు.

735 మి.యూ. చేరిన జల విద్యుదుత్పత్తి

ఆత్మకూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : భారీ స్థాయిలో వరద వస్తున్న కారణంగా ఎగువ, దిగువ జల విద్యుదుత్పత్తి కేంద్రాలలో 735 మిలియన్ యూనిట్లకు ఉత్పత్తి చేరిందని ఎస్ఈ శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ జూరాల ఉత్పత్తి కేంద్రంలో ఆరు యూనిట్లను ప్రారంభించి 3.088 మిలియన్ యూనిట్లను చేపట్టగా, ఇప్పటి వరకు 364.602 మిలియన్ యూనిట్లను రాబట్టినట్లు తెలిపారు. దిగువ జూరాల ఉత్పత్తి కేంద్రంలో ఉత్పత్తిని నిలిపివేసినట్లు పేర్కొన్నారు. వరద తగ్గుముఖం పట్టే వరకు దిగువ జూరాల కేంద్రంలో ఉత్పత్తిని ప్రారంభించే అవకాశం లేదని తెలిపారు.

ఔషధాల ఆవిష్కరణలో ఫార్మసిస్టులే కీలకం

» పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్

పాలమూరు యూనివర్సిటీ, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి) : కొత్త ఔషధాల ఆవిష్కరణలకు ఫార్మసిస్టులే కీలకమని పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ ఆడిటోరియంలో నిర్వహించిన ఫార్మసిస్టు డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ రమేష్‌బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. వైద్యులకు, రోగులకు మధ్య వారధిగా ఫార్మసిస్టులు పని చేస్తారని అన్నారు. ఫార్మసీ విద్యార్థులు విరివిగా పరిశోధనలు చేయాలని, ఈ రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు రామ్మోహన్, ఫార్మసీ ప్రిన్సిపాల్ చంద్రకాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీపీఐ జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నికైన బాలనరసింహ



కందనూలు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ 25వ జాతీయ మహాసభల్లో మూడో సారి జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా బాలనరసింహ గురువారం ఎన్నికయ్యారు. ఉమ్మడి జిల్లా ఉద్యమ నిర్మాణానికి ఈ ఎన్నిక ఎంతో ఉపయోగపడుతుందని స్థానిక నాయకులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన అలుపెరుగని కృషి చేసినట్లు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా చైతన్యం కావాలి

» ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి


వనపర్తి టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని, ఆర్థికంగా చైతన్యం కావాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 9వ వార్డు అంబేద్కర్ కళాభవన్‌లో ఐద్వా ఆధ్వర్యంలో రెండో రోజు శిక్షణ తరగతులు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటికి మూలం ఆర్థికంగా చైతన్యం కాకపోవడమేనన్నారు. మహిళలు చైతన్యం అయినప్పుడు దోపిడీ, వెనుకబాటును అధిగమించవచ్చన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర చాలా గొప్పదన్నారు. అనంతరం ఐద్వా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీ, గద్వాల సాయిలీల, కవిత, ఉమా, రేణుక, శాంతమ్మ, పార్వతి, రమీజా, సుశీల తదితరులు పాల్గొన్నారు.

పీయూ స్నాతకోత్సవానికి హాజరుకావాలి

» ఎంపీ డీకే అరుణకు ఆహ్వాన పత్రం అందజేత

పాలమూరు యూనివర్సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పాలమూరు యూనివర్సిటీలో వచ్చే నెల 16న జరిగే నాల్గవ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని గురువారం ఎంపీ డీకే అరుణకు వీసీ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ పూస రమేశ్‌బాబు ఆహ్వానపత్రికను అందించారు. యూనివర్సిటీలో జరిగే అభివృద్ధి పనులు, విద్యావిధానం, కొత్తకోర్సులు, బడ్జెట్, వసతులు తదితర అంశాల గురించి చర్చించారు.

ప్రకటించిన చేనేత రుణమాఫీ చేయాలి



బ్యాంకు ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు, నాయకులు

అమరచింత, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేనేత కార్మికులకు మంజూరు చేసిన రుణమాఫీని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం వనపర్తి జిల్లా అమరచింతలో నేతన్నలు ప్రధాన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. వీరికి బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ , సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు మద్దతు తెలిపారు. నేత కార్మికులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులకు రూ.లక్ష లోపు రుణమాఫీని ప్రకటించి ఏడాది కావస్తున్నా ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. రాస్తారోకో నిర్వహించిన అనంతరం కార్మికులందరూ ర్యాలీగా పట్టణంలోని యూనియన్ బ్యాంకు ఎదుట ధర్నా చేపట్టారు. ప్రభుత్వం రుణమాఫీ డబ్బులను పడిన వెంటనే కార్మికులందరికీ ఇవ్వడం జరుగుతుందని మేనేజర్ హామీ మేరకు ఆందోళన విరమింపజేశారు. కార్యక్రమంలో మంగ లావణ్య, క్యామ భాస్కర్, నరసింహులు గౌడ్, రాజన్న, దుబాయ్ వెంకటేశ్వర్‌రెడ్డి, రమేశ్, పారుపల్లి శ్రీనివాసులు, క్యామ కుమార్, రాములు, నామాల రవి, తిరుమల సత్యం, రంగు జగదీశ్, వెంకటేశ్వరమ్మ, కురుమన్న, పాండు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో ఫుట్‌బాల్‌కు పూర్వవైభవం

» ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

» ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీ



తలపడుతున్న కరీంనగర్, ఖమ్మం జట్లు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పాలమూరులో ఫుట్‌బాల్‌కు పూర్వ వైభవం కోసం కృషి చేస్తామని, క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీకి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా మైదానం అభివృద్ధికి రూ. 16 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఫుట్‌బాల్‌లో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు క్రీడా పతకాన్ని ఆవిష్కరించారు. టోర్నీలో టీంలను విభజించారు. వనపర్తి, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, రంగారెడ్డి, గద్వాల, మెదక్, వరంగల్ జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు, జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు ఎస్పీ వెంకటేశ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఫల్గున, జిల్లా ప్రధాన కార్యదర్శి భానుకిరణ్, రమేష్‌కుమార్, శంకర్ లింగం, గజానంద్‌కుమార్, ప్రసన్నకుమార్, నందకిశోర్, రామకృష్ణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ జట్టు శుభారంభం

మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ జట్టు 2-0తో తేడా ఖమ్మంపై గెలిచింది. ఆదిలాబాద్ 2-0తో నిజామాబాద్‌పై, కరీంనగర్ జట్టు 4-1తో ఖమ్మంపై, రంగారెడ్డి జట్టు 6-0తో నల్గొండపై, మెదక్ జట్టు 7-0తో వరంగల్‌పై గెలుపొందాయి. వనపర్తి, నిజామాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.

టెండర్లకు వేళాయె..

(5వ పేజీ తరువాయి)

లైసెన్స్ ఫీజు నిర్ణయించారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో..

మద్యం దరఖాస్తు ఫీజు రూ.3 లక్షలకు పెంచడంతో దరఖాస్తులు ఏమేర వస్తాయోనన్న అభిప్రాయాలు వస్తున్నాయి. గతేడాది అధిక సంఖ్యలో దరఖాస్తులు స్తాయి. ఈసారి స్థానిక ఎన్నికల నేపథ్యంలో టెండర్లు ఎక్కువగా వస్తాయని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, మునిసిపల్ ఎన్నికలను ప్రభుత్వం ఇంకా నిర్వహించలేదు. కొత్త పాలసీ 2 నెలల తరువాతనే ప్రారంభం కానుంది. వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత పాలసీ సమయం ఉండగానే ప్రక్రియ పూర్తవుతుందా? అన్న ఆందోళన కొత్తగా టెండర్లలో పాల్గొనాలనుకుంటున్న వ్యాపారుల్లో నెలకొంది. ఇక ప్రస్తుత వ్యాపారులు మాత్రం తమ గడువు ముగిసేలోపే ఎన్నికలు రావాలని కోరుకుంటున్నారు.

మైక్రో బ్రూవరీకి ఒకే ఒక్క దరఖాస్తు

పాలమూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మైక్రో బ్రూవరీ ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు గురువారంతో ముగిసింది. గడువు ముగిసే సమయానికి ఒకే ఒక దరఖాస్తు వచ్చింది. పాలకొండకు చెందిన కుర్వ లింగం పేరిట దరఖాస్తు దాఖలైంది. మైక్రో బ్రూవరీకి జనం పెద్దగా ఆసక్తి చూపలేదన్న విషయం స్పష్టమవుతోంది. ఎంతమంది దరఖాస్తు చేసుకున్నా అందరికీ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. అయితే అందుకు ఏడాదికి రూ.5 లక్షలు చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలి. వెయ్యి గజాల స్థలంలో యూనిట్ నెలకొల్పాల్సి ఉంటుంది. ప్రతీ లీటర్ బీరుపై రూ.50 ప్రభుత్వానికి చెల్లించాలి. ఉత్పత్తి చేసిన బీరును 36 గంటల్లో వినియోగించాల్సి ఉంటుంది. లేదంటే ఆ బీరు నిల్వలను పారబోయాలి. మైక్రో బ్రూవరీ మిషనరీ ఏర్పాటుకు రూ.కోటిన్నర వరకు ఖర్చయ్యే అవకాశం ఉంది. అందుకే ఎవరూ ఆసక్తి చూపలేదని తెలుస్తోంది.



దుకాణంలో నిల్వ ఉన్న మద్యం సీసాలు

చరిత్ర వక్రీకరణను కలంతో అడ్డుకుందాం

» విజ్ఞానదర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు టీ.రమేశ్



మాట్లాడుతున్న విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు రమేశ్

మహబూబ్‌నగర్ న్యూటౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రస్తుత పాలకుల కుట్రలతో వక్రీకరణకు గురవుతుందని, దాన్ని నేటితరం కలంతో అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞాన దర్శిని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు టీ.రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని జలజం జూనియర్ కళాశాలలో తెలంగాణ సాయుధ పోరాటంపై తెలంగాణ సాహితి, సంయుక్త టీపీఎస్‌కే ఆధ్వర్యంలో నిర్వహించిన కవితా గానం, సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చరిత్రకు సంబంధం లేని వ్యక్తులు వక్రీకరించి చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను వివరించారు. రకరకాల కార్యక్రమాల ద్వారా ఈ పోరాట గాథల్ని జనం ముందుకు తీసుకుపోవాలని సూచించారు. వీర తెలంగాణ పోరాటంపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో ఉమ్మడి జిలాకు చెందిన కవులు కవితాగానం చేశారు. తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షుడు ఖాజా మైనుద్దీన్, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర కన్వీనర్ కురుమూర్తి, ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు, ఎస్.రమేశ్ గౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా హక్కులు కల్పించాలి

» పోలేపల్లి సెజ్‌లో యువకుల నిరాహారదీక్ష

జడ్చర్ల, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆంక్షలు లేకుండా ఇళ్ల స్థలాలపై సర్వహక్కులు కల్పించాలని పోలేపల్లి సెజ్ నిర్వాసితుల పక్షాన యువజన సంఘాల సభ్యులు గురువారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉషానిసత్య ఆంజనేయులు మాట్లాడుతూ.. పోలేపల్లి సెజ్ ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారంతో పాటు ఇళ్ల స్థలాలను పోరాడి సాధించుకున్నామన్నారు. ఆ స్థలాలకు సంబంధించి సర్వహక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కొందరు రియల్టర్లు ఇప్పటికే కొందరిని ర్వాసితుల స్థలాలను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు టీఎస్ఐఐసీ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో పరిశ్రమల నుంచి వ్యర్థాలను కుప్పలుగా పోసి, కాల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యర్థాలతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. నిర్వాసితుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని కోరారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య, చెన్నయ్య, యాదయ్య, రామస్వామి, నరసింహ, సురేశ్, సాయి, విష్ణు, సంపత్, నాగరాజు, వెంకట్, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉషానిసత్య ఆంజనేయులు

నలిగిపోతున్న కాటన్ సీడ్ రైతులు

(5వ పేజీ తరువాయి)

దురావస్థలో ఉన్నారు. ఆర్గనైజర్లు, కంపెనీలు మాత్రం కాటన్ సీడ్ ద్వారా రైతులను ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పుకుంటూ డబ్బులు కాజేస్తున్నారు. ఏటికేడు ఈ సాగు పెరుగుతుండటానికి ఒక కారణం. దీనికి రైతులు అలవాటుపడటం అయితే.. మరోకారణం అప్పుల ఊబిలోకి దించి వారితో ప్రతీఏటా ఆర్గనైజర్లు సాగు చేయించడమేనని చెప్పవచ్చు. కొందరు ఆర్గనైజర్లు కంపెనీల వద్దకు వెళ్లి పేమెంట్లు కూడా ఆలస్యం చేయాలని చెప్పి అలా అయితే తమ వద్ద రైతులు అప్పులు తీసుకుంటారనే భావనతో ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

సబ్ ఆర్గనైజర్ల పేరుతో దోపిడీ

కాటన్ సీడ్ కంపెనీలు నేరుగా రైతులతో డీల్ చేయకుండా మధ్యలో ఆర్గనైజర్లను నియమించుకున్నాయి. ఆర్గనైజర్ల ద్వారానే రైతులు కాటన్ సీడ్ సాగు కోసం ఫౌండేషన్ సీడ్‌ను, కావాల్సిన పెట్టుబడి సాయాన్ని పొందుతారు. పంట వచ్చిన తర్వాత ఆర్గనైజర్ల మిల్లుల్లోనే జిన్నింగ్, డీలింటింగ్ చేయించి విత్తనాల నుంచి మూడు ప్యాకెట్లు శాంపిళ్లు తీసి ఒకటి రైతుకు, ఒకటి ఆర్గనైజర్‌కు, మరొకటి కంపెనీకి పంపిస్తారు. కంపెనీకి పంపించిన విత్తనాలను జర్మినేషన్ లేదా గ్రో ఔట్ టెస్టు చేసిన తర్వాత వాటి నాణ్యతను చూసి పాస్ లేదా ఫెయిల్‌ను నిర్ధారిస్తారు. ఫెయిల్ అయితే ఆ విత్తనాలను రైతులకు ఇవ్వాలి. పాస్ అయితే కంపెనీ ముందుగానే నిర్ణయించిన ధరను ఆర్గనైజర్ల ద్వారా రైతుకు చెల్లించాలి. ఏదైనా పంట వేస్తే కనీసం నెల రోజుల్లోనే డబ్బులు రైతులకు అందుతాయి. కానీ, కాటన్‌సీడ్ డబ్బులు రావాలంటే కనీసం ఆరు నెలల నుంచి సంవత్సరం సమయం పడుతుంది. అన్ని రోజులు ఎదురుచూసిన తర్వాత కూడా పాస్ అయితేనే డబ్బులు చెల్లిస్తారు. అయితే ఇందులో సబ్ ఆర్గనైజర్లు అనే విధానం అసలే ఉండదు. కానీ ఆర్గనైజర్లు తాము నేరుగా ఫీల్డ్‌కు వెళ్లకుండా రెండు లేదా మూడు గ్రామాలకు తమ మనిషిని ఒకరిని నియమించుకుంటారు. అతడు ఆ ఆర్గనైజర్ వద్ద పనిచేసే సిబ్బంది అనుకోవచ్చు. కానీ వారిని కూడా ఇందులో బాధ్యులుగా చేసి సబ్ ఆర్గనైజర్లు అని పేరు పెట్టి వారి పేర బకాయిలు రాసి చివరికి వారిని అప్పులపాలు చేస్తున్నారు. సదరు సబ్ ఆర్గనైజర్లు రైతుల వద్ద దోపిడీ చేస్తున్నారు.

అప్పునకు, రైతుల డబ్బులకు లింక్

సబ్ ఆర్గనైజర్లు ఒకరకంగా చెప్పాలంటే ఆర్గనైజర్లు తమ అనుకూలత కోసం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ. అయితే ఈ సబ్ ఆర్గనైజర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఎగ్గొడుతున్నారు. గతంలో అయిజ మండలంలోని ఒక ప్రధాన ఆర్గనైజర్ ఇదే పద్ధతిలో సబ్ ఆర్గనైజర్‌ను బలిచేసే ప్రయత్నం చేయగా చాలారోజులు గొడవ జరిగింది. తాజాగా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం గూడెం దొడ్డితో పాటు చాలా గ్రామాల్లో సబ్ ఆర్గనైజర్లు తమకు అప్పులు ఉన్నారని చెప్పి ఆర్గనైజర్లు రైతులకు పంట డబ్బులు ఇవ్వడం లేదు. అసలు సబ్ ఆర్గనైజర్ అప్పులకు రైతులకు ఏం సంబంధం అనేది ప్రశ్న. ఒక్క గూడెందొడ్డిలోనే దాదాపు 9 మంది రైతులకు రూ. 35 లక్షల వరకు ఒక ఆర్గనైజర్ ఇవ్వాల్సి ఉంది. ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండని అటు ఆర్గనైజర్, ఇటు సబ్ ఆర్గనైజర్లు బెదిరిస్తున్నారు. నియోజకవర్గంలో చాలా గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. సబ్ ఆర్గనైజర్ అప్పులకు బాధ్యత వహించకుండా ఆర్గనైజర్‌కు ఎదురుతిరిగినప్పుడల్లా సదరు ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఇవ్వడం లేదు. సబ్ ఆర్గనైజర్ల దగ్గరకు వెళ్తే తనకు సంబంధం లేదని చెబుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సంబంధం లేదంటున్నారు



మేము కౌలుకు భూములు తీసుకొని కాటన్‌సీడ్ సాగు చేసినం. ఆర్గనైజర్ రాంచంద్రారెడ్డి ద్వారా సహదేవుడు మాకు గింజలు ఇచ్చాడు. రాంచంద్రారెడ్డి గుమాస్తాలే వచ్చి పంట చూసుకున్నారు. పత్తి పండిన తర్వాత కూడా రాంచంద్రారెడ్డి మిల్లులోనే వేశాం. శాంపిళ్లు కూడా ఆ మిల్లులోనే ఇచ్చాం. సహదేవుడిని డబ్బులు అడిగితే రేపు, మాపు ఇస్తా అంటున్నాడు. అన్నింటికీ బాధ్యులైన రాంచంద్రారెడ్డిని అడిగితే ఎన్నిసార్లు ఇవ్వాలి డబ్బులు, సహదేవుడికి ఇచ్చాను. అప్పు పడినాడు అంటున్నారు. ఇప్పుడు మేము వెళ్లి మా పంట డబ్బులు ఎవరిని అడగాలి. 9 మంది రైతులకు దాదాపు రూ. 35 లక్షలు ఇవ్వాలి.

\- నర్సింహులు, కాటన్ సీడ్ రైతు, గూడెందొడ్డి

మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

» నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోశ్



రహదారి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అధికారులు

వంగూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామమైనా కొండారెడ్డిపల్లిలో కలెక్టర్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అడిషనల్ కలెక్టర్ దేవసహాయం పర్యటించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొండారెడ్డిపల్లి అభివృద్ధికి ప్రభుత్వం రూ. 91.71 కోట్ల అంచనా వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఈ నెల 29న వస్తున్నట్లు తెలిపారు. సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల పురోగతి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతీ శాఖ అధికారి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ జనార్దన్‌రెడ్డి, వేమారెడ్డి, జొజ్జ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

» నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి



మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

చారకొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎంపీ, ఎమ్మెల్యే సీతారాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ ఢేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం మండలంలోని సిరసనగండ్లలో మినీ గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో విఫలమయ్యారని విమర్శించారు. 22 నెలల ప్రజా పాలనలో పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ భూముల్లో ఇళ్లు కూల్చి వేతకు గురైన బాధితులకు 290 సర్వే నంబర్‌లో ఇంటి స్థలాల కోసం భూమి పూజ చేశారు. బాధితులకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఆర్డీవో జనార్దన్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్‌నాయక్, నాయబ్ తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, గుండె వెంకట్‌గౌడ్, బాల్‌రాంగౌడ్, జైపాల్, మహేందర్, బాలరాజు, గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవాలి

» జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్

» రాష్ట్రస్థాయి టోర్నీకి తరలిన జిల్లా జట్టు



జిల్లా కబడ్డీ జట్టుతో సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో జిల్లా జట్టు విజేతగా నిలవాలని జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్ ఆకాంక్షించారు. నిజామాబాద్ జిల్లా ముక్‌పాల్‌లో గురువారం నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ టోర్నీలో పాల్గొనే జిల్లా బాల, బాలికల జట్లు తరలివెళ్లాయి. గురువారం స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టు క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి టోర్నీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎంపికకావాలన్నారు. ప్రతిభ గల వారికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, తిరుపతయ్య, నర్సింహులు, బాలరాజయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మినీ హ్యాండ్‌బాల్ రాష్ట్ర జట్టుకు ఎంపిక

జడ్చర్ల, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి మినీ హ్యాండ్‌బాల్ పోటీల రాష్ట్ర జట్టుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికైనట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్‌లోని నిజాంకాలేజ్ గ్రౌండ్‌లో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి దివ్యశ్రీతేజ, నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి రభాని ఎంపికయ్యారని తెలిపారు. ఇటీవల తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర జట్టు ఎంపికలో ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారని వివరించారు. క్రీడాకారులను అసోసియేషన్ సభ్యులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, తఖియొద్దీన్, కాల్వరాంరెడ్డి, పీడీ శోభారాణి అభినందించారు.

గద్వాల ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

» ఎస్పీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

గద్వాల క్రైం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పార్టీ ఫిరాయించి పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టులు, అసెంబ్లీ స్పీకర్, ప్రజలను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టిస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్పీ శ్రీనివాసరావుకు బీఆర్ఎస్ నాయకుడు కుర్వ విజయ్‌కుమార్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకుడిని అంటున్నారని, ప్రజలచే ఎన్నుకోబడిన నియోజకవర్గంలో ఆయన ఏ పార్టీలో ఉన్నారో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని గతంలో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారని, ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు అర్థమయ్యేరీతిలో ఆ పార్టీ జెండాలతో ఫ్లెక్సీలు వెలిశాయన్నారు. జూన్ 25న ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ జాతీయ నాయకుల నుంచి నియోజకవర్గ నాయకుల వరకు ఉన్న వేదికను పంచుకున్నారన్నారు. అంతటితో ఆగక కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దానం, ఉపేందర్, రాము, కుమార్, కృష్ణ, రాజు, సుధాకర్, మధు, అంజి తదితరులు ఉన్నారు.


కూష్మాండా దేవిగా దర్శనమిచ్చిన అలంపూర్ జోగుళాంబ అమ్మవారు


జడ్చర్లలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో లక్ష్మీనారాయణ స్వామి సమేతంగా అమ్మవారు


గోపాల్‌పేటలో కాత్యాయనీ దేవిగా భక్తుల పూజలందుకున్న అమ్మవారు


అచ్చంపేటలోని భ్రమరాంబ ఆలయంలో కాత్యాయనీ దేవి అలంకరణలో అమ్మవారు


శాంతినగర్ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో లలితాంబికాదేవిగా అమ్మవారు


అమిస్తాపూర్ సరస్వతీదేవి ఆలయంలో పార్వతి దేవిగా అమ్మవారు

జై జగదాంబా.. నమోనమామి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా, అలంపూర్ క్షేత్రంలో కొలువైన జోగుళాంబ అమ్మవారు కూష్మాండాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వనపర్తి జిల్లా, గోపాల్‌పేట చెన్నకేశవ స్వామి, కొత్తకోట పట్టణంలోని భవానీ శంకర, నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబికా దేవి ఆలయాల్లో అమ్మవారు కాత్యాయనీ మాతగా భక్తుల పూజలందుకున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా శాంతినగర్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు లలితాంబికా దేవిగా దర్శనమిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర మునిసిపాలిటీలోని అమిస్తాపూర్ సరస్వతీ దేవి ఆలయంలో అమ్మవారిని పార్వతీదేవిగా అలంకరించారు.

- ఆంధ్రజ్యోతి, నెట్‌వర్క్

క్రైం కార్నర్

భూ ఆక్రమణ కేసులో నిందితులకు జైలు శిక్ష

» జోగుళాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల క్రైం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) :ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టిన నిందితులకు 5 రోజుల జైలు శిక్ష, లేదా రూ.500 జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు ఇచ్చినట్లు జోగుళాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల జిల్లా, మల్దకల్ మండల పరిధిలోని కుర్తిరావుల్‌చెర్వుకు చెందిన హరిజన తిములమ్మ, పెద్ద బుచ్చన్న దంపతులు సర్వేనెంబర్ 46లో ఉన్న ప్రభుత్వ భూమిలో అనధికారికంగా బాత్‌రూమ్‌ల నిర్మాణం చేపట్టారు. ఈ విషయంపై తహసీల్దార్ మీర్ అజీమ్ అలీ 2020, ఫిబ్రవరి 27న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్‌ఐ కృష్ణఓబుల్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని కోర్టులో చార్జిషీట్ నమోదు చేశారు. ఎస్పీ ఆదేశం మేరకు, అదనపు ఎస్పీ శంకర్ సూచనలతో, డీఎస్పీ మొగులయ్య పర్యవేక్షణలో మహబూబ్‌నగర్ కోర్టులో సాక్షులను కోర్టులో హాజరుపరిచారు. గురువారం మొదటి అదనపు సెషన్స్ కోర్టు న్యాయాధికారి కళ్యాణ్‌చక్రవర్తి ఇరువర్గాల వాదనలు విన్నారు. నిందితులపై నేరం రుజువు కావడంతో తిమ్ములమ్మ, బుచ్చన్నలకు ఐదు రోజుల జైలుశిక్ష అనుభవించాలని, లేదా రూ. 500 జరిమానా చెల్లించాలని తీర్పు వెల్లడించారు. నేరస్థులకు శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, కోర్టు లైజనింగ్ ఏఎస్‌ఐ నర్సింహులును ఎస్పీ అభినందించారు.

బావిలో పడి వివాహిత మృతి


తిరుపతమ్మ (ఫైల్)

లింగాల, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వివాహిత మృతి చెందింది. లింగాల ఎస్‌ఐ వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా, లింగాల మండల కేంద్రానికి చెందిన వివాహిత తోళ్ల తిరుపతమ్మ(43) బుధవారం పొలానికి వెళ్లింది. దూడల కోసం నీళ్లు తెచ్చేందుకు బిందె తీసుకొని బావి వద్దకు వెళ్లింది. అక్కడ నీరు తోడుతూ ప్రమాదవశాత్తు కాలు జారి అందు లో పడిపోయింది. పొలానికి వెళ్లిన ఆమె ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గురువారం తెల్లవారుజామున పొలానికి వెళ్లి వెతకగా, ఆమె మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు భర్త బాలస్వామి, ఇద్దరు కుమారులు న్నారు. పెద్దకుమారుడు సాయిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఊర్కొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా, ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేటలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కప్పెర హనుమంతు (29) కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్థులు గమనించి పురుగుల మందు డబ్బాను లాక్కున్నారు. 108 అంబులెన్సులో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

మూడు దుకాణాల్లో చోరీ


చోరీ జరిగిన దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ నాగన్న

దేవరకద్ర, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర మండల కేంద్రంలోని మూడు దుకాణంలో చోరీ జరిగింది. ఎస్‌ఐ నాగన్న తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని వీరప్పయ్య కాంప్లెక్స్‌లో ఉన్న మూడు కిరాణా దుకాణాల్లో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు. రూ. 84 వేల విలువైన సిగరెట్లు, కొంత నగదును ఎత్తుకెళ్లారు. సంఘటనపై యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య


రామచంద్రి (ఫైల్)

గోపాల్‌పేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. గోపాల్‌పేట ఎస్‌ఐ నరేశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వనపర్తి జిల్లా, గోపాల్‌పేట మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన ద్యారపోగు రామచంద్రి (37) కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఆ బాధ భరించలేక బుధవారం సాయంత్రం పొలానికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. అతడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆటోలో నుంచి కింద పడి వ్యక్తి మృతి

గోపాల్‌పేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆటోలో నుంచి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. వనపర్తి జిల్లా, గోపాల్‌పేట మండలంలోని జయన్న తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కావలి లక్ష్మయ్య (40) గురువారం ఉదయం వనపర్తికి వెళ్లేందుకు రేమద్దుల నుంచి వస్తున్న పాల ఆటోలో ఎక్కాడు. డ్రైవర్ రాకాసి మనోహర్ రెడ్డి ఆటోను అజాగ్రతతో నడపడంతో లక్ష్మయ్య జారి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అదే ఆటోలో వనపర్తి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు అంబులెన్సులో హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. సంఘటనపై మృతుడి భార్య కావలి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేశ్‌కుమార్ తెలిపారు.

రేపు ఎల్‌ఐసీ-ఐసీఈయూ ఆధ్వర్యంలో సెమినార్

కల్వకుర్తి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో సెప్టెంబరు 27న ఉదయం 11గంటలకు 'దేశ సమగ్రతలో భారత రాజ్యాం గం, ఆర్థిక ప్రగతిలో ప్రభుత్వ రంగాలు' అనేక అంశాలపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఎల్‌ఐసీ-ఐసీఈయూ కల్వకుర్తి బ్రాంచ్ కార్యదర్శి లక్ష్మణాచారి తెలిపారు. కల్వకుర్తిలో గు రువారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను నాయకులతో కలిసి విడుదల చేశారు.

చేజిక్కిన కలల కొలువు

గ్రూప్-1లో సత్తాచాటిన ఉమ్మడి పాలమూరు జిల్లా యువత

వనపర్తి విద్యావిభాగం/ వడ్డేపల్లి/ పెద్దకొత్తపల్లి/ దేవరకద్ర/ రాజోలి/ వంగూరు/ బిజినేపల్లి/ జడ్చర్ల/ మహబూబ్‌నగర్ న్యూటౌన్/ మహబూబ్‌నగర్/ తాడూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) ఉన్నతస్థాయికి ఎదగాలన్న వారి ఆకాంక్ష ఫలించింది. శ్రమకు తగిన ప్రతిఫలం లభించింది. ఒత్తిడిని జయించారు. ఒడిదుడుకులను అధిగమించారు. విజయకేతనం ఎగురవేశారు. ఉన్నత ఉద్యోగాలకు ఎంపికై యువతరానికి ఆదర్శంగా నిలిచారు. గ్రూప్-1 ఫలితాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు యువతీ యువకులు ఉత్తమ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' వారిని పలుకరించింది. వారి కుటుంబ పరిస్థితులు, సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకున్నది. వివరాలిలా ఉన్నాయి...

కడప డీఎస్పీ సహకారంతో.. : పరశురాముడు,



కడప డీఎస్పీ శ్రీరామ చంద్ర సహాయ సహకా రాలతో గ్రూప్-1లో మంచి ర్యాంకు సాధిం చానని జోగుళాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం పైపాడు గ్రామా నికి చెందిన పరశురాముడు తెలి పారు. యూట్యూబ్‌లో డీఎస్పీ ఫోన్ నెంబర్ తెలుసుకొని ఫోన్ చేయగా, ఆయన ఆన్‌లైన్‌లో ఉచి తంగా శిక్షణ ఇచ్చారని చెప్పారు. గ్రూప్-1లో 858 ర్యాంక్ సాధించి ఎంపీడీవోగా ఎంపికైన ఆయన ప్రస్తుతం అలంపూర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. వారి స్వగ్రామం మ ల్దకల్ మండ లంలోని ఎల్కూరు కాగా, పరశు రాముడు జన్మించిన ఏడాదికే తండ్రి మంగలి రంగన్న ప్రాణాలు కోల్పోయారు. దీంతో తల్లి మహేశ్వరమ్మ పుట్టినూరు అయిన వడ్డేపల్లి మండ లం పైపాడులో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. పరశురాముడు ఇంటర్మీడియట్ తర్వాత కుటుంబ పరిస్థితుల కారణంగా కొన్నేళ్లపాటు తమ కుల వృత్తిని కొనసాగించారు. ఓ సెలూన్ షాపులో పని చేస్తూనే పరీక్షలకు సిద్ధమై 2018లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. 2020లో అలంపూర్ పట్టణానికి చెందిన శాంతమ్మ, బీచుపల్లి దంపతుల కుమార్తె రజితను వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ తర్వాత ఓపెన్ డిగ్రీ పూర్తి చేసి, గ్రూప్-1కు సిద్ధమయ్యారు.

అనుకున్నది సాధించాను

» ఉజ్వల, మాన్‌దొడ్డి


తల్లిదండ్రులతో ఉజ్వల

తాను అనుకున్నది సాధించానని గ్రూప్-1 ఫలితాల్లో 191 ర్యాంకు సాధించి, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ (సీటీవో)గా ఎంపికైన ఉజ్వల తెలిపారు. తన విజయానికి తలిదండ్రుల ప్రోత్సాహమే కారణమని ఆమె చెప్పారు. జోగుళాంబ గద్వాల జిల్లా, రాజోలి మండలంలోని మాన్‌దొడ్డి గ్రామానికి చెందిన ఆమె తల్లిదండ్రులు వి.లక్ష్మీదేవి, పద్మనాభం దంపతులు పిల్లల చదువుల కోసం షాద్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఉజ్వల హైదరాబాద్ లోని నారాయణ ఆకాడమీలో సివిల్స్‌కు సిద్ధం అవుతున్నారు. సీటీవో ఉద్యోగానికి ఎంపికవడం సంతోషంగా ఉందని తెలిపారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం

» సబిరెడ్డి సుదీప్‌రెడ్డి, వనపర్తి



వనపర్తి పట్టణానికి చెందిన సబిరెడ్డి సుదీప్ రెడ్డి గ్రూప్ -1 ఫలితాల్లో సత్తా చాటారు. తండ్రి సబిరెడ్డి వెంకట్‌రెడ్డి బీజేపీ నాయకుడు కాగా, తల్లి అనిత గృహిణి. వారి కుమారుడు సుదీప్‌రెడ్డి గ్రూప్-1 జోనల్‌లో 57వ ర్యాంకు, రాష్ట్ర స్థాయంలో 131వ ర్యాంకును సొంతం చేసుకొని, డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఉద్యోగం చేస్తూనే సివిల్స్‌కు సిద్ధమవుతానన్నారు. భవిష్యత్తులో ఐఏఎస్ సాధించి, పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని సుదీప్‌రెడ్డి తెలిపారు.

తల్లిదండ్రులకు రుణపడి ఉంటా..

» మొగిలి రాకేశ్, కల్వకోలు



నాగర్‌కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండలం, కల్వకోల్‌కు చెందిన రాకేశ్ గ్రూప్-1లో 603 ర్యాంకు సాధించి వాణిజ్య పన్నుల అధికారిగా ఎంపికయ్యారు. అతడి తల్లిదండ్రులు చాకలి మొగిలి లక్ష్మీ, వెంకటేశ్వర్లు కుల వృత్తి చేసుకుంటూ కుమారుడిని చదివించారు. వారి కష్టానికి ప్రతిఫలం లభిం చింది. రాకేశ్ ఉన్నతోద్యోగం సాధించారు. తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, రుణ పడి ఉంటానని చెప్పారు. అతడిని కల్వకోలు యువక బృందం అభినందించింది.

కష్టానికి తగిన ప్రతిఫలం

» పడమటి వెంకటేశ్, దేవరకద్ర



కష్ట నష్టాలకు ఓర్చి తల్లిదండ్రులు తనను చదివించారని, అందుకు తగిన ప్రతిఫలం అభించిందని మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన పడమటి వెంకటేశ్ అన్నారు. అతడు గ్రూప్-1లో 244 ర్యాంకు సాధించాడు. తల్లిదండ్రులు భారతమ్మ, సంజీవరెడ్డి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గ్రూప్-1లో మంచి ర్యాంకు సాధించి మునిసిపల్ కమిషనర్‌గా ఎంపికయ్యాడు. తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

సివిల్స్ సాధించడమే లక్ష్యం

» దాసరి సౌమ్య, లింగంపేట



సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని గ్రూప్-1 ర్యాంకర్ దాసరి సౌమ్య అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన ఆమె గ్రూప్-1 ఫలితాల్లో 256 స్థానం సాధించి సెలెక్టెడ్ పోస్టు కోడ్-2కు (డీఎస్పీ) ఎంపికయ్యారు. ఆమె తల్లిదండ్రులు గిరివర్ధన్, సులోచనా రాణి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. దాసరి సౌమ్య గ్రూప్-1లో సత్తాచాటి డీఎస్పీ హోదాకు ఎంపిక వడం పై కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

తల్లి, సోదరుల ప్రోత్సాహం : వావిలాల చిరంజీవి, పోతారెడ్డిపల్లి



తల్లి, సోదరుల ప్రోత్సాహంతోనే గ్రూప్-1లో విజయం సాధించానని వావిలాల చిరంజీవి తెలిపారు. వంగూరు మండలం పోతారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వావిలాల కాశన్న, శకుంతల దంపతుల కుమారుడు వావిలాల చిరంజీవి గ్రూప్-1లో రాష్ట్ర స్థాయి 169వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్)గా ఎంపికయ్యారు. చిరంజీవి చిన్నతనంలోనే తండ్రి కాశన్న మృతి చెందాడు. ఐఐటీ మద్రాసులో బీటెక్, ఎంటెక్ పూర్తి చేసిన చిరంజీవి 2013లో ఆర్ అండ్ బీ శాఖలో ఏఈఈగా ఎంపికై నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పని చేశారు. ఆ తర్వాత పదోన్నతిపై డీఈఈగా మహబూబ్‌నగర్‌కు బదిలీ అయ్యారు. తాజాగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్)గా ఉద్యోగం సాధించారు. ఆయన భార్య మాధవి హైకోర్టులో ఎస్‌వోగా విధులు నిర్వర్తిస్తున్నారు.

నిజాయితీగా సేవ చేస్తా

» ఎస్.సాయి మహేశ్‌గౌడ్, మహబూబ్‌నగర్


తల్లిదండ్రులతో మహేశ్‌గౌడ్

నిజాయతీగా ప్రజలకు సేవలు చేస్తానని, గ్రూప్-1 ర్యాంకుతో వచ్చిన ఉద్యోగం చేస్తూనే సివిల్స్ సాధించేందుకు కృషి చేస్తానని మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన మహేశ్‌గౌడ్ అన్నారు. అతడు గ్రూప్-1లో రాష్ట్ర స్థాయిలో 165, మల్టీజోన్‌లో 66వ ర్యాంకు సాధించి, డీఎస్పీగా ఎంపికయ్యారు. తండ్రి ఎస్.గిరి ధర్‌గౌడ్ ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.

డీఎస్పీగా ఎంపికైన ఎస్‌ఐ

» సుజాత, బుసిరెడ్డిపల్లి



మహబూబ్‌నగర్ భరోసా కేంద్రం ఎస్‌ఐగా పనిచేస్తున్న సుజాత గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 405, మల్టీ జోన్-2లో 225వ ర్యాంక్ సాధించి, డీఎస్పీగా ఎంపికయ్యారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన సుజాత స్వగ్రామం పాన్‌గల్ మండలం బుసిరెడ్డిపల్లి. 2018లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. 2020లో ఎస్‌ఐగా ఉద్యోగం సాధించారు. తాజాగా గ్రూప్-1లో ప్రతిభను చాటి, డీఎస్పీ స్థాయికి ఎదిగారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి, పలువురికి గాయాలు

అలంపూరు చౌరస్తా/ పెబ్బేరు/ కృష్ణ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా, ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామశివారులో టోల్‌ప్లాజా సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. కడప జిల్లా, ఒంటిమిట్ట ప్రాంతానికి చెందిన మస్తాన్ (27) హైదరాబాద్, కొండాపూర్‌లోని ఓ హోటల్‌లో పని చేస్తున్నాడు. ఇటీవలే అక్కడే ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న కడపకు చెందిన వహీదాను వివాహం చేసుకున్నాడు. కడపలో ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు బుధవారం రాత్రి ఇద్దరూ కలిసి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. వారు పుల్లూరు టోల్‌ప్లాజా దాటగానే రోడ్డు పక్కన ఆగి ఉన్న ఓ డీసీఎంను ఢీకొనడంతో మస్తాన్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనపై భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శేఖర్ తెలిపారు.

- వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలంలోని రంగాపూర్ సమీపంలో కర్నూల్ వైపు వెళ్లుతున్న డీసీఎం డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుకనే హైదారాబాద్ నుంచి కడపకు వెళ్తున్న కారు దాన్ని ఢీకొన్నది. ఆ కారును షాద్‌నగర్ నుంచి జోగులాంబ ఆలయానికి వెళ్తున్న మరో కారు ఢీకొన్నది. దాని వెనుకే వస్తున్న మరో రెండు కంటైనర్లు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. సంఘటనలో రెండు కార్లు ధ్వంసం కాగా, ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. మిగతా వారంతా క్షేమంగా బయటపడ్డారు. ఈ విషయంపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

- వీపనగండ్లకు చెందిన రిటైర్డ్ ఏఈ గంగిరెడ్డి కుమారుడు విజయ్, కుమార్తె శోభ, మనుమరాలు మహీరలతో కలిసి కర్నూల్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. రంగాపూర్ బైపాస్ వద్ద జాతీయ రహదారిని దాటేందుకు కారును నిలపగా, హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న కంటైనర్ ఢీకొన్నది. గంగారెడ్డి కంటికి, మహీర తలకు గాయాలయ్యాయి. పోలీసులకు సమాచారం అందడంతో విచారణ చేపట్టారు. కంటైనర్‌ను రంగాపూర్ సమీపంలోని పెట్రోల్ బంకులో ఆపి, డ్రైవర్ పరారైనట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


సంఘటనా స్థలంలో భర్త మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య వహీదా

- నారాయణపేట జిల్లా, కృష్ణ మండల పరిధిలోని గుడెబల్లూరు శివారులో, 167వ జాతీయ రహదారిపై వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని టాటా ఏస్ వాహనం ఢీకొన్నది. గ్రామానికి చెందిన గిర్ని శంకరప్ప మనుమరాలితో కలిసి ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొని, పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. స్థానికులు తాతా, మనమరాళ్లను స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

సాకారమైన అమ్మానాన్నల కల

» మండ్ల పవన్ కుమార్

» గ్రూప్-1లో 25వ ర్యాంకు



కొత్తకోట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : అమ్మానాన్నల కలను సాకారం చేయడంలో సఫలమయ్యానని గ్రూప్-1 ర్యాంకర్ మండ్ల పవన్‌కుమార్ అన్నారు. వనపర్తి జిల్లా, కొత్తకోట మండలంలోని వడ్డెవాట గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి దంపతుల కుమారుడు మండ్ల పవన్ కుమార్ గ్రూప్-1 ఫలితాల్లో 510 మార్కులతో 25వ ర్యాంకు సాధించారు. ర్యాంకు ఆధారంగా ఆయన డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికకు అర్హత లభించిం దని ఆయన తెలిపారు.

735 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

ఆత్మకూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జూరాల ఎగువ, దిగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి 735 మిలియన్ యూనిట్లకు చేరిందని ఎస్ఈ శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ జూరాల ఉత్పత్తి కేంద్రంలో ఆరు యూనిట్ల ద్వారా 3.088 మిలలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసినట్లు, ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు మొత్తం 364.602 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయినట్లు తెలిపారు. దిగువ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసినట్లు చెప్పారు. వరద తగ్గుముఖం పట్టేవరకు దిగువ జూరాల కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించే అవకాశం లేదని తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మక్తల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ క్రీడా పోటీల్లో నారాయణపేట జిల్లా బాలికల జట్టు 4వ స్థానం సాధించిందని షూటింగ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలం తెలిపారు. మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 9 జట్లపై విజయం సాధించి మహబూబ్‌నగర్ జట్టు మూడవ స్థానం, 8 జట్లను ఓడించి నారాయణపేట 4వ స్థానం సాధించాయన్నారు. వారిలో ప్రతిభ చూపిన ఐదుగురు క్రీడాకారులను నవంబర్‌లో ఉత్తరప్రదేశ్ గజియాబాద్‌లో నిర్వహించనున్న షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. విజేతలకు షూటింగ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి రితురాజ్‌తోమర్, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ ఐలయ్యలు ట్రోఫీ, జ్ఞాపికలను అందించారు.



నారాయణపేట జిల్లా జట్టు క్రీడాకారులకు జ్ఞాపికను అందిస్తున్న షూటింగ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి రితురాజ్ తోమర్

నేడు తీగలపల్లి భూ నిర్వాసితుల పాదయాత్ర

కోడేరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఏదుల రిజర్వాయర్‌లో భాగంగా భూములు కోల్పోయిన తీగలపల్లి భూ నిర్వాసితుల నష్టపరిహారం చెల్లించాలని తీగలపల్లి గ్రామం నుంచి మండల కేంద్రమైన కోడేరు వరకు నేడు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

దసరాకు అదనంగా పది బస్సులు

వనపర్తి రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మ, దసరా పండగలు, వరుస సెలవుల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ ఇప్పటికే అదనంగా 10 ఆర్టీసీ బస్సులను నడిపిస్తుంది. ప్రతీరోజు యధావిధిగా వెళ్లే బస్సులతో పాటు అదనంగా హైదరాబాద్, గద్వాల, కర్నూల్‌కు బస్సులను నడిపిస్తున్నారు.



ఆర్టీసీ డిపోలో ఉన్న బస్సులు

జిల్లాల్లో 116 ఆర్టీసీ బస్సులు

వనపర్తి డిపోలో 116 ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. అందులో 44 ప్రైవేటు, 72 ప్రభుత్వ బస్సులున్నాయి.

ప్రయాణికులకు అదనపు చార్జి..

ఇప్పటికీ మహాలక్ష్మీ పథకం అమలుతో బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. టికెట్లు తీసుకున్న పురుషులు చాలా చోట్ల బస్సుల్లో కూర్చోవడానికి సీట్లు దొరకక నిలబడి దూర ప్రాంతాలకు కూడా ప్రయాణం చేస్తున్నారు. బస్సు చార్జీలు ఉన్నదానికంటే అదనంగా వసూలు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయండి



ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం సురక్షితం, దూర ప్రాంతాలకు వెళ్లే వారు కూడా ఆర్టీసీలోనే ప్రయాణం చేయాలి. దసరా పండుగను పురస్కరించుకొని అదనంగా పది బస్సులను నడిపిస్తున్నాం. ప్రయాణికులు సురక్షితంగా గమ్యాన్ని చేరేందుకు తగు చర్యలు తీసుకున్నాం. అదనంగా చార్జీలు ఏమీ లేవు... ఒకవేళ పై అధికారుల సూచన మేరకు దసరా పండుగ కంటే ముందు రెండు రోజులు తర్వాత రెండు రోజులు చార్జీలు పెంచే అవకాశం ఉంది.

- దేవేందర్ గౌడ్, ఆర్టీసీ డీఎం

విద్యార్థుల డ్రాప్ అవుట్‌పై దృష్టి సారించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థుల డ్రాప్ అవుట్లపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అపార్ ఐడి క్రియేషన్, విద్యార్థుల డ్రాప్ అవుట్లు సహా తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల డ్రాప్ అవుట్ల కారణంగా ముఖ్యంగా అమ్మాయిల్లో బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి దీనిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, ఎంఈవో లు, ప్రిన్సిపాల్స్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పాన్‌గల్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. గురువారం పాన్‌గల్ మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లిలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పంచాయతీ కార్యదర్శులు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకున్న కుటుంబాల నుంచి ఎల్(1) కేటగిరిలోని వారి వివరాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఆన్‌లైన్‌లో డాటా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాల వివరాలు సేకరించి ఆన్‌లైన్ చేయాలన్నారు. మండల కేంద్రంలో బుసిరెడ్డిపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఆన్‌లైన్ సర్వే చేయడాన్ని కలెక్టర్ పరిశీలించారు.

పర్యావరణంతో మమేకమయ్యే పండుగ

వనపర్తి రూరల్ : ప్రజలు పర్యావరణంతో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రెండో రోజు బతుకమ్మ సంబరాలను జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేటి బతుకమ్మ సంబరాలకు కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, యాదయ్య పాల్గొని బతుకమ్మకు పూజలు చేశారు.

అమరచింత అభివృద్ధికి నిధులు మంజూరు



అమరచింతలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

అమరచింత, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులను మంజూరు చేయడంతో గురువారం కాంగ్రెస్ నాయకులు సంబరాలను జరుపుకున్నారు. పట్టణంలోని యూనియన్ బ్యాంకు ఎదురుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేస్తు బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధి కోసం టీపీసీసీ కల్లు గీత సెల్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ప్రోత్సాహంతో రాష్ట్ర ప్రభుత్వంచే నిధులను మంజూరు చేయడానికి కృషి చేశారని అన్నారు. అయుబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్ కుమార్, కమలాకర్ గౌడ్, రవికాంత్, విష్ణు, విష్ణు, తిరుమలేష్, అంజి గౌడ్, తౌఫిక్, అశ్వక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



కొత్తకోట వై జంక్షన్ వద్ద అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఆత్మకూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షితమైన ప్రయాణం చేసుకోవచ్చని ఆత్మకూరు సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్‌లు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణ పరిధిలోని కొత్తకోట వై జంక్షన్ వద్ద ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్ చేయకుండా జాగ్రత్తలు పాటించి హెల్మెట్ ధరించాలని సూచించారు.

ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి) : పట్టణాలు, పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేందాలంటే ప్రజాప్రభుత్వంతోనే సాధ్యమని జిల్లా బ్లాక్ కాంగ్రెస్, పట్టణ, మండల అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రాములు, విజయవర్ధన్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి సమీపంలోని డబుల్ బెడ్‌రూం కాలనీలలో సీసీరోడ్ల నిర్మాణాలకు నగర సంస్థ నుంచి రూ.2కోట్ల 50లక్షల నిధులు మంజూరయ్యాయి. గురువారం డబుల్ బెడ్‌రూం కాలనీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతే రాములు, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, లక్ష్మణ్ నాయుడు, రణదీర్ రెడ్డి, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పట్టణాన్ని స్వచ్ఛతగా ఉంచుకోవడం ప్రజల బాధ్యత

కొత్తకోట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణాన్ని స్వచ్ఛతగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని అడిషనల్ కలెక్టర్ యాదయ్య అన్నారు. గురువారం పట్టణంలో స్వచ్ఛత హై సేవ స్వచ్ఛ ఉత్సవంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ సాత్ నినాదంతో చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటి నుంచి వచ్చే చెత్తను మునిసిపాలిటీ చెత్త బండిలోనే వేయాలన్నారు. శరీరాన్ని శుభ్రంగా ఉంచుకున్నట్లే ఇంటి చుట్టూ మురుగు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చన్నారు. అంతకు ముందు మునిసిపల్ కార్యాలయం నుంచి చెనగ చెరువు కట్టనుంచి వెంకటగిరి క్షేత్రం వరకు ర్యాలీగా వెళ్లి స్వచ్ఛ సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 1, 2వ వార్డులో నిర్మాణంలోని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. కమిషనర్ సైదయ్య నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బోయోజ్, డాక్టర్ బాబు, శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, సుభాష్, మోహన్‌రెరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పెట్రోల్ బంక్ పోస్టర్ ఆవిష్కరణ



పోలీస్ పెట్రోల్ బంక్ ప్రచార పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నాణ్యమైన ఇంధనాన్ని అందించడమే పోలీస్ పెట్రోల్ బంక్ ధ్యేయమని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీస్ పెట్రోల్ బంక్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లో నాణ్యత, పరిమాణం ఎక్కడ కూడా తగ్గకుండా ఇంధనాన్ని పోలీసు పెట్రోల్ బంక్‌లో పెట్రోల్, డీజీలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని, వాహనాల్లో నాణ్యమైన, కల్తీ లేని పెట్రోల్‌ను లేదా డీజిల్‌ను వాడితేనే ఇంజిన్ చాలా కాలం నడుస్తుంన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఉమా మహేశ్వరరావు, నరేష్, రవిపాల్, అప్పల నాయుడు, శ్రీనివాస్, జలంధర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి సంస్థాన వారసుడిని కలిసిన ఎస్పీ

వనపర్తి సంస్థాన వారసుడైన శ్రీ రాజా కృష్ణదేవరావును ఎస్పీ రావుల గిరిధర్ గురువారం నాగవరం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. 450 సంవత్సరాలకు పైగా సాగిన వనపర్తి సంస్థాన విశేషాలపై వారు మాట్లాడుకున్నారు. వనపర్తి పట్టణ, జిల్లాలోని శాంతి భద్రతల గురించి రాజా కృష్ణదేవరావు ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఏదేని అవసరమైనప్పుడు తమ వంతు సహకారం అందజేస్తామని రాజావారు ఎస్పీకి తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు, వనపర్తి పట్టణ ఎస్ఐ హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఆత్మకూరు విద్యార్థులు



రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికైన అనిత, కీర్తి

ఆత్మకూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఆత్మకూరు ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు బాలికల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంతోషిని తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అనిత, కీర్తిలు జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఆత్మకూరు విద్యార్థులు ఎంపిక పై ఆత్మకూరు మండల విద్యాధికారి కొండాపురం బాలరాజు, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రహమతుల్లా తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులు విద్యార్థులను అభినందించారు.

ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



అమరచింతలో దీన్ దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఖిల్లాఘణపురం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెంకటాంపల్లి, మానాజీ పేట, ఖిల్లాఘణపురం మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ సహ వ్యవస్థాపక నాయకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

పెబ్బేరు : సమాజంలో ప్రతీ ఒక్కరికి స్వాతంత్ర్య ఫలాలు అందాలని, అందుకోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని మాజీ జడ్పీ చైర్మెన్ లోక్నాథ్ రెడ్డి కొనియాడారు. అనంతరం మునిసపాలిటీలోని వివిధ వార్డుల్లో మొక్కలను నాటి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

శ్రీరంగాపురం : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో, మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. గ్రామాల్లో మొక్కలు నాటారు.

అమరచింత : పట్టణంలోని బీజేపీ జెండా కట్ట వద్ద పండిత్ దీన్ దయాళ్ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు నివాళులర్పించారు.

సమాజంలో అందరూ సమానులే..

వనపర్తి రూరల్ : సమాజంలో అందరూ సమానులే అనే భావన లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. గురువారం వనపర్తి మండల పరిధిలోని చిట్యాల అంజనగిరిల్లో దీన్ దయాళ్ జయంతి నిర్వహించారు.

గోపాల్‌పేట : దేశ ప్రజలకు అభివృద్ధి చేయడంలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

రేవల్లి : మండలంలోని శానాయిపల్లిలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు.

కాత్యాయనీ దేవిగా అమ్మవారి దర్శనం

గోపాల్‌పేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా దుర్గమాతకు పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో చెన్నకేశవ అలయం వద్ద దేవి నవరాత్రుల ఉత్సవాలను గ్రామస్థులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం నాలుగో రోజు కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఉదయం వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, నవగ్రహాలు, పంచామృత అభిషేకం, గణపతి పూజ చేయించారు.



అమరచింతలో కాత్యాయని అవతారంలో..

అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఖిల్లాఘణపురం : మండల కేంద్రంలోని కురువ గేరి శివాలయం ఆవరణలో గురువారం అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో భక్తులు కోలాటాలు, బొడ్డెమ్మలు వేస్తూ సందడి చేశారు.

అమరచింత : మండల కేంద్రంలోని కృష్ణానగర్‌లో వెలిసిన కాళికాదేవి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

ఆత్మకూరు : మండలంలోని ఆయా గ్రామాల్లో మహాలక్ష్మి దేవిగా అలంకరణలో దర్శనమిచ్చారు. ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని కేశవ నగర్ అంజనేయ స్వామి బాల బ్రహ్మేశ్వర స్వామి వెంకటేశ్వర స్వామి ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహాలక్ష్మీగా అవతారం ఇచ్చిన అమ్మవారికి రెండు కోట్ల 72 లక్షల 72 వేల, 727 రూపాయలతో వాసవి, వనతి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ఘనంగా అమ్మవారిని అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



ఖిల్లాగణపురంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

కొత్తకోట : పట్టణంలోని భవానీ శంకర, భక్త మార్కండేయస్వామి, కన్యకా పరమమేశ్వరి, కానాయపల్లి గ్రామ కోటిలింగేశ్వరస్వామి ఆలయాల్లోని అంబా భవానీ మాత కాత్యాయని దేవీగా, పార్వతి దేవీ లలితా దేవీగా, వానవి మాత కాత్యాయని దేవీగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయాల్లో మహిళలు కుంకమార్చన చేశారు. పామాపురం, పాలెం, సంకిరెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, అమడబాకుల, కనిమెట్ట, కొత్తకోట పాత పట్టణం, దండుగడ్డ కాలనీల్లో దేవీ మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయాల నిర్వాహకులు అన్నదానం చేశారు.



ఆత్మకూరులో నోట్లతో అమ్మవారిని అలంకరించిన ఆర్యవైశ్యులు, కొత్తకోట కోటిలింగేశరస్వామి దేవాలయంలో.., గోపాల్‌పేటలో కాత్యాయని దేవిగా..



ఆత్మకూరు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

న్యూస్ బాక్స్

నేడు వైద్య శిబిరం

వీపనగండ్ల, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం చెవి, ముక్కు, గొంతు వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈఎన్‌టీ డాక్టర్ మధు చక్రవర్తి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన ఎస్ఐకి సన్మానం

శ్రీరంగాపురం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ కె.హిమబిందును మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం సన్మానించారు. జగన్నాథంనాయుడు, ఆర్.వెంకటస్వామి, రమేష్, అంజనేయులు పాల్గొన్నారు.

- ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ కె.హిమబిందును ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. బి.రమేష్, ఆశన్న, కవిత, లక్ష్మణ్, విజయ్ పాల్గొన్నారు.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆమెను గురువారం సన్మానించారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఆదిత్యరెడ్డి ఓదార్పు



యూసుఫ్‌ను పరామర్శిస్తున్న జిల్లెల ఆదిత్యరెడ్డి

వనపర్తి టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పలువురు బాధిత కుటుంబ సభ్యులను ఏఐపీసీ నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్) డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి పరామర్శించి ఓదార్చారు. గురువారం పట్టణంలోని పలువురిని పరామర్శించిన ఆయన సుధాకరచారి దశదిన కర్మకు హాజరై మృతుడి చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బాలానగర్ నివాసి ఎల్లప్ప కుమార్ హఠార్మణాన్ని తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి ఎల్లప్ప కుమార్ మృతదేహంపై పూలమాలలతో నివాళి అర్పించారు. అదే విధంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు అనీస్ తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు యూసుఫ్ అనారోగ్య విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

అంగన్‌వాడీల ముందస్తు అరెస్టు

పెబ్బేరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని చలో సచివాలయం కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్‌వాడీలను పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తు అరెస్టులు చేయడాన్ని రాధ, ఉమామహేశ్వరి, వెంకటేశ్వరమ్మ ఖండించారు.

అరెస్టు చేయడం సరైనది కాదు

వీపనగండ్ల : హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న వారిని అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి అన్నారు. చలో హైదరాబాద్ గురువారం వీపనగండ్ల మండలం నుంచి వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలను సీఐటీయూ మండల కోఆర్డినేటర్, ఆశలను పోలీసులు అరెస్టు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ హక్కుల కోసం పోరాటం చేసేందుకు వెళ్తున్న వారిని అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

ఆరోగ్య వ్యవస్థలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

వనపర్తి వైద్యవిభాగం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ రోగి ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆరోగ్య వ్యవస్థలో ఫార్మసిస్టుల పాత్ర చాలా కీలకమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆల్లే శ్రీనివాసులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మసిస్టులు రోగికి అందించే ఔషధాలు కేవలం మందులు మాత్రమే కాదని, రోగి సంపూర్ణ ఆరోగ్యానికి జీవనాధారమైన మార్గాలన్నారు. ఫార్మసిస్టులు ప్రజలకు చేరువగా ఉంటూ వారి ఆరోగ్య అవసరాలు తీర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తు వెన్నుముకలా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, పరిమళ, కురుమూర్తి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత



షాపులను కూల్చివేస్తున్న అధికారులు

చిన్నంబావి, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో సర్వే నెంబర్ 163 లో జూరాల కాల్వ డి36 సబ్‌మైనర్ కాల్వపై అక్రమంగా నిర్మించిన దుకాణాలను ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాసులు ఎక్సకవేటర్ సాయంతో కూల్చివేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ భూములను స్థలాలను కబ్జా చేయకూడదని అన్నారు